ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :208 శనివారం మే 23 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా....

**హుజురాబాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు! దందా దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్నచిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణ వెల్లువేత్తుతున్నాయి..అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..**




(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్): మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా"ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే పై అధికారులు చూడరా? లేక వారికి కూడా వాటాలు ఉన్నాయా " అని అనుమానాలు వస్తున్నాయి . రోజుకో కొత్త ఆరోపణలు వినిపిస్తున్నా ఇప్పటివరకు విభాగం నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది... ప్రజలు కోరుకోనేది హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ పై తక్షణమే విచారణ, చేసి అక్రమాలకు తెరదించాలి కరీంనగర్ జిల్లా










▶**సాధారణ సేవలకు కూడా లంచం తప్పదా?** కార్యాలయానికి వచ్చే ప్రజల మాటల్లోమార్కెట్ విలువ ధ్రువపత్రం,ఎన్ కంబమెన్స్ సర్టిఫికేట్ (ఇసి సిసి),పేరు మార్పు,పత్రాల్లో చిన్నతప్పిదాల సరిదిద్దింపులకి ఎంతో కొంత ముట్ట చెప్పాలి.. ఆ సబ్ రిజిస్ట్రార్ కు **అన్నింటా 'చేతి'వాటమే.. ,?**ఏ పని అయినా కొంత మొత్తాన్ని తప్పక ముట్టజెప్పాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. దస్త్రాన్ని బట్టి .20000 ఇరవై వేల రూపాయల నుంచి .50000 యాభై వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని, కొంత క్లిష్టమైన రిజిస్ట్రేషన్లకు అయితే లక్షల్లో డబ్బులు అడుగుతున్న పరిస్థితి నెలకొన్నట్టు బాధితులు చెబుతున్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ దళారులకు అడ్డగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వారిదే హవా..,? కార్యాలయం లో దళారుల హవా అంతగా పెరిగిపోయి, వారి లేకుండా క్యూలైన్ కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దళారులే ఫైళ్లు తీసుకెళ్లి తెచ్చే పరిస్థితి ఉండడంతో, వారికి ఎవరూ అడ్డంకి చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది.

హుజురాబాద్ ప్రజల కోరినది ఒక్కటే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బహిరంగంగా లావా దేవిలు జరుగుతున్న లంచాలు, దళారుల ఆధిపత్యంపై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని. నిజమైన సేవ కోసం వచ్చే సాధారణ ప్రజలు ఇలాంటి దౌర్జన్యాలకు గురికావొద్దని వారు వేడుకుంటున్నారు.దళారుల అడ్డాగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయండ ప్రజల సమస్యలపై సంబంధిత శాఖ ఎప్పుడు స్పందించనుంది? ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడ లేని విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇకనైనా స్పందించి సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం **అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో**






ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :208 శనివారం మే 23 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




- జూన్ 18న పోలింగ్ నిర్వహణ
- ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు స్థానాలకు ఎన్నిక
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మే 22 (మనప్రజాప్రతినిధి): దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 24 రాజ్యసభ స్థానాల ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌తో పాటు పలు రాష్ట్రాల్లో రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 1న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. జూన్ 8 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. జూన్ 11 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 18న పోలింగ్ నిర్వహించి అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపడతారు. జూన్ 20తో మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.ఈ ఎన్నికల్లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో నాలుగేసి రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మూడేసి స్థానాలు, ఝార్ఖండ్‌లో రెండు స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తారు. అలాగే మణిపుర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీశ్ పదవీకాలం జూన్ 26తో ముగియనుంది. దీంతో రాష్ట్రంలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ పదవీకాలం ముగియనుండగా, కర్ణాటకలో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పదవీకాలాలు కూడా ముగియనున్నాయి. దీంతో ఈ




ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. బ్యాలెట్ పత్రంపై ప్రాధాన్యత క్రమాన్ని గుర్తించేందుకు రిటర్నింగ్ అధికారి అందించే వైలెట్ రంగు ప్రత్యేక పెన్నును మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో ఓటు గుర్తిస్తే ఆ ఓటు చెల్లదని హెచ్చరించింది. ఎన్నికల నిర్వహణపై పరిశీలకులతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించింది. ఇదే సమయంలో మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన రెండు రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికల షెడ్యూల్‌ను కూడా ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో ఎన్‌సీపీ నాయకురాలు సునేత్రా అజిత్ పవార్ రాజీనామాతో ఒక స్థానం ఖాళీ కాగా, తమిళనాడులో అన్నాడీఎంకే నేత సీవీ షణ్ముగం రాజీనామాతో మరో స్థానం ఖాళీ అయింది. ఈ రెండు స్థానాలకు కూడా జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నారు

## రైతుల సమస్యలపై కవిత ఆగ్రహం






- సెక్రటేరియట్ ముందు వడ్లు పోసి నిరసన
- కొనుగోళ్లలో ఆలస్యంపై ప్రభుత్వానికి హెచ్చరిక
- రైతులను మోసం చేస్తున్నారంటూ విమర్శలు

హైదరాబాద్, మే 22 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల గోస పట్టని ప్రభుత్వానికి బుద్ధి రావాలనే ఉద్దేశంతో సెక్రటేరియట్ ముందు నిరసన చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో వడ్లు పోసి నిరసన తెలియజేసినట్లు వెల్లడించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలనే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోయిందని మండిపడ్డారు. మండుతున్న ఎండల కారణంగా రైతులు వడదెబ్బకు గురై కల్లాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలు, పొద్దుతిరుగుడు పువ్వు, జొన్నలను రైతులు ఆరబెడుతూ కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంటా వేసే సిబ్బంది లేక రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో తరుగు తీస్తున్నారని, తేమ పేరుతో కొనుగోళ్లను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్‌గా చూపిస్తూ మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని, ఈ వ్యవహారాలను పర్యవేక్షించే అధికారులు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పండిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రక్షణ సేన తరఫున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.ఇవాళ సెక్రటేరియట్ ముందు చేపట్టిన నిరసన కేవలం శాంపిల్ మాత్రమేనని కవిత హెచ్చరించారు. వానలు పడేలోపు కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయకపోతే తెలంగాణ రక్షణ సేన మరింత తీవ్రంగా ఉద్యమంలోకి దిగుతుందని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. కొనుగోళ్లలో పారదర్శకత తీసుకురావాలని, మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. రైతులకు న్యాయం జరగకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణలో తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తూ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సూచించారు.

## డీలిమిటేషన్‌పై షర్మిల విమర్శలు


- దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గకూడదని కాంగ్రెస్ డిమాండ్
- నారా లోకేష్ వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల స్పందన
- సమాఖ్య సమతౌల్యాన్ని కాపాడాలని పిలుపు

అమరావతి, మే 22 (మనప్రజాప్రతినిధి): లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత, మంత్రి నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి మెరుగైన మానవాభివృద్ధి సూచికలు సాధించిన దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించకూడదన్నదే కాంగ్రెస్ పార్టీ వైఖరి అని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశంపై విడుదల చేసిన ప్రకటనలో షర్మిల మాట్లాడుతూ




## భారత్‌సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఢిల్లీలో ప్రధాని మోదీతో సైప్రస్ అధ్యక్షుడి భేటీ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
- వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో సహకారం విస్తరణ



న్యూఢిల్లీ, మే 22 (మనప్రజాప్రతినిధి): భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడిస్తో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ తెలిపారు. భారత్‌సైప్రస్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చేయాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. భారత్, సైప్రస్ దేశాల మధ్య ఉన్న సన్నిహిత బంధాలు ఉమ్మడి విలువలపై ఆధారపడి ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇరు దేశాలు మరింత సమగ్ర భాగస్వామ్యంతో ముందుకు సాగనున్నాయని తెలిపారు. పరస్పర సహకారంతో ప్రపంచస్థాయిలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయని చెప్పారు.వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో భారత్‌సైప్రస్ సంబంధాలు వేగంగా విస్తరిస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య పెట్టుబడుల ప్రవాహం పెరగడం ఆనందదాయకమని తెలిపారు. రానున్న రోజుల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. సాంకేతికత,

2

# డీలిమిటేషన్‌పై షర్మిల విమర్శలు

మొదటి పేజీ తరువాయి



కేవలం లోక్‌సభ స్థానాల సంఖ్య పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు రక్షణ లభించదన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల సాపేక్ష ప్రాతినిధ్యం, రాజకీయ ప్రభావం తగ్గకుండా చూడటమే అసలైన సవాల్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత పి చిదంబరం ట్వీట్‌కు ప్రతిస్పందిస్తూ నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం 2026 తర్వాత జరిగే జనాభా గణన అనంతరం డీలిమిటేషన్ ప్రక్రియ తప్పనిసరిగా జరుగుతుందని షర్మిల తెలిపారు. ఆ పరిస్థితిలో అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య బలం తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల గొంతుకను తగ్గించే ఎలాంటి పునర్విభజన ప్రక్రియనైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోందన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఈ సమస్యకు సరైన ప్రత్యామ్నాయాలను అన్వేషించడంలో విఫలమైందని షర్మిల ఆరోపించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు అధిక ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వడం, వికేంద్రీకరణను ప్రోత్సహించడం వంటి సూచనలను కేంద్రం పట్టించుకోలేదన్నారు. కేవలం లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపునే పరిష్కారంగా చూపించడం సరైంది కాదని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని షర్మిల విమర్శించారు. ఇప్పటికే జాతీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల వాణిని అణచివేస్తున్నారని ఆరోపించారు. సమాఖ్య సమతౌల్యాన్ని, పార్లమెంటరీ పనితీరును కాపాడకుండా సభను విస్తరిస్తే ప్రజాస్వామ్య చర్చలు మరింత బలహీనపడతాయని వ్యాఖ్యానించారు. మరోవైపు నారా లోకేష్ మాట్లాడుతూ ఆర్టికల్ 81 ప్రకారం 2026 తర్వాత డీలిమిటేషన్ తప్పనిసరిగా జరుగుతుందని గుర్తు చేశారు. దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ అసమతుల్యతను సరిచేయడానికే అన్ని రాష్ట్రాలకు దామాషా ప్రకారం సీట్లు పెంచే ప్రతిపాదనను ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియను ఎందుకు వ్యతిరేకించిందో సమాధానం చెప్పాలని లోకేష్ ప్రశ్నించారు.

# భారత్‌సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి



సముద్ర రవాణా, సేవల రంగం, మౌలిక వసతులు వంటి విభాగాల్లో సహకారం పెంపుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. వ్యాపార అవకాశాలను విస్తరించడం ద్వారా ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం కలుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ వేదికలపై పరస్పర మద్దతును కొనసాగించేందుకు కూడా అంగీకరించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడిస్ భారతదేశంతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలని తమ దేశం ఆకాంక్షిస్తోందని తెలిపారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం తమ దేశానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహబంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా భారత్‌సైప్రస్ సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారం పెరగడం ద్వారా రెండు దేశాలకు ఆర్థికంగా లాభం చేకూరే అవకాశం ఉందని అభిప్రాయ పడుతున్నారు. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక రంగాల్లో కూడా ఈ భాగస్వామ్యం కీలకంగా మారనుందని విశ్లేషిస్తున్నారు.

# ప్రజా పాలనతో సంక్షేమ ఫలాలు

### -జూన్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
### -విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు
### -ములుగులో జిల్లా స్థాయి సమావేశం
### -మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు, మే 22 (మనప్రజాప్రతినిధి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ములుగు జిల్లా లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. జూన్ రెండో తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్ల మంజూరు ప్రారంభిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పిస్తోందన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందని మంత్రి వివరించారు. అర్హుల జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. రోజు విడిచి రోజు రాగి జావ, వేడి పాలు అందిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు. దివ్యాంగ ఇంటర్ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కొత్తగా 38




వేలకుపైగా పెన్షన్లు జూన్ రెండో తేదీన పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు లేవని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో యువత కోసం భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ కింద కోట్ల రూపాయల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అలాగే కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టులో పిటిషన్



### -విద్యార్థులపై అదనపు భారం అంటూ అభ్యంతరాలు
### -వచ్చే వారం విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడి
### -జూలై 1 నుంచి మూడో భాష బోధన ప్రారంభం

3

# తమిళనాడులో ఎంఆర్ఎఫ్ విస్తరణ చర్చలు



### -సీఎం విజయ్‌తో ఎంఆర్ఎఫ్ ప్రతినిధుల భేటీ
### -పెట్టుబడులు, ఎగుమతులపై కీలక చర్చ
### -తమిళనాడులో కార్యకలాపాల విస్తరణకు ప్రణాళికలు

చెన్నై, మే22(మనప్రజాప్రతినిధి): తమిళనాడులో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన కీలక సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ప్రముఖ టైర్ తయారీ సంస్థ ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎం. మమ్మెన్‌తో పాటు డిప్యూటీ చైర్మన్ అరుణ్ మమ్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ మమ్మెన్ తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ను కలిశారు. రాష్ట్రంలో ఎంఆర్ఎఫ్ కార్యకలాపాలు, భవిష్యత్ పెట్టుబడులపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. తమిళనాడులో ఇప్పటికే కొనసాగుతున్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమల పనితీరు, ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణపై ముఖ్యమంత్రి కార్యాలయంలో చర్చలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా తయారీ విభాగాలు, ఎగుమతుల విస్తరణకు సంబంధించిన కొత్త పెట్టుబడులపై సంస్థ ప్రతినిధులు ప్రభుత్వానికి వివరించినట్లు తెలిసింది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచ మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తమిళనాడులో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఎంఆర్ఎఫ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఎగుమతుల విభాగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఆటోమొబైల్ రంగానికి అనుబంధ పరిశ్రమల అభివృద్ధిలో ఎంఆర్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల విధానాలు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. పరిశ్రమల విస్తరణకు అవసరమైన భూములు, విద్యుత్, రవాణా సదుపాయాలపై ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం విజయ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. తమిళనాడును దేశంలో ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎంఆర్ఎఫ్ సంస్థ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రముఖ స్థానం సంపాదించుకుంది. టైర్లు, ఆటో మొబైల్ ఉత్పత్తుల తయారీలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. తమిళనాడులోని తయారీ యూనిట్లు కంపెనీకి ప్రధాన కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమివ్వనున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంలో తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న సమయంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పరిశ్రమల విస్తరణతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం

# సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టులో పిటిషన్

తరువాయి భాగం



న్యూఢిల్లీ, మే 22 (మనప్రజాప్రతినిధి): సీబీఎస్ఈ అనుబంధ విద్యాసంస్థల్లో త్రిభాషా విధానాన్ని తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విద్యా సంవత్సరంలో తొమ్మిదో తరగతి నుంచే త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సీబీఎస్ఈ నిర్ణయించగా, దీనిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ప్రముఖ సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. త్రిభాషా విధానం అమలుతో విద్యార్థులపై అదనపు ఒత్తిడి పడే అవకాశముందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే పాఠ్యభారం ఎక్కువగా ఉన్న సమయంలో ఒక్కసారిగా మూడు భాషలు నేర్చుకోవడం విద్యార్థులకు కష్టమవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని వాదించారు. ఈ అంశంపై స్పందించిన సుప్రీంకోర్టు కేసును వచ్చే వారం విచారణకు తీసుకుంటామని తెలిపింది. సీబీఎస్ఈ ఇటీవలే త్రిభాషా విధానంపై అధికారిక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ జూలై 1 నుంచి మూడో భాష బోధన ప్రారంభం కానుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ2020, నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్2022 ప్రకారం ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్1, ఆర్2, ఆర్3 విధానాల కింద త్రిభాషా బోధన కొనసాగుతుంది. మూడు భాషల్లో కనీసం రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా ఉండాలని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. మూడో భాషగా మరో భారతీయ భాషను లేదా విదేశీ భాషను ఎంపిక చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించారు. త్రిభాషా విధానం కోసం సీబీఎస్ఈ మొత్తం 42 భాషలను ఎంపిక చేసి వాటికి సంబంధించిన సిలబస్ రూపొందించింది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన భాషలను విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చు. వచ్చే ఏడాది పదో తరగతిలో కూడా త్రిభాషా విధానం అమల్లోకి రానున్నప్పటికీ, దీనికి ప్రత్యేక బోర్డు పరీక్ష నిర్వహించబోమని సీబీఎస్ఈ వెల్లడించింది. మూడో భాషకు సంబంధించిన మార్కులను అంతర్గత మూల్యాంకనం ఆధారంగా తుది ఫలితాల్లో కలుపుతామని బోర్డు తెలిపింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 22 మే :సిరిసిల్లలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాస్థాయి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా, అనంతరం ఇల్లంతకుంట మండలానికి చెందిన లబ్ధిదారులు గడ్డం మాధురి, మచ్చ పద్మలకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముస్కానిపేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట సర్పంచ్ ఎం.రాజు, వెల్జిపూర్ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, రంగపేట సర్పంచ్ మేడిపెల్లి భాస్కర్ రెడ్డి, తాళ్లపెల్లి ఉపసర్పంచ్ ఎలుక రామస్వామి, వార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన అమాలి కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.సిపిఎం సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో మద్దూర్ లో ఉన్న కోఆపరేటివ్ సొసైటీ ఆఫీస్ ముందు శుక్రవారం రోజున సుమారు రెండు వందల యాభై మంది హమాలీ కార్మికులతో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో లారీలు సరిగా రాకపోవడంతో హమాలీ కార్మికుల రాత్రింబవళ్లు కష్టపడుతూ వడ్లు కాంటబెట్టి లోడ్ చేస్తున్నారు ఇదే క్రమంలో ఈనెల 10న రాత్రి పది గంటల సమయంలో వడ్ల బస్తాలు లారీలో లోడ్ చేస్తుండగా అక్కడ ప్రభుత్వ అధికారులు విద్యుత్ దీపాలు సరిగా వేయపోవడంతో నెట్ కూలి లారీ కింద ఉన్న ముగ్గురు హమాలి కార్మికులపై అరవై బస్తాలు పడడంతో ముగ్గురు కార్మికులకు గాయాలయ్యాయని సిద్ధమల్లు అనే కార్మికునికి కాలి నాలుగు వేళ్ళు విరిగాయని ఈ ఘటనపై కో-ఆపరేటివ్ సొసైటీ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు.రెక్క ఆడితే గాని డొక్క నిండని కార్మికులకు,రాత్రింబవళ్లు కష్టపడి వడ్లు లోడ్ చేస్తున్నప్పటికీ కార్మికుల శ్రమతో అధికారులు డబ్బులు దండుకుంటున్నారని కార్మికులకు ప్రమాదాలు జరిగితే నష్టపరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం తగదని తెలిపారు ప్రతిరోజు ప్రభుత్వ అధికారులు కొనుగోలు సెంటర్లను నామమాత్రంగా సందర్శింస్తు కనీస సౌకర్యాలు విద్యుత్ దీపాలు మంచినీరు నీడ కోసం టెంట్ వేయించడం లేదని తెలిపారు అధికారుల నిర్లక్ష్యం వల్లనే అమాలి కార్మికులు గాయపడ్డారని వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాంటాలు బంద్ చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు.ఇదే క్రమంలో నాయకులు,అమాలి కార్మికులు కోపరేటివ్ సొసైటీ అధికారులతో మద్దూరు ఎస్సై.అసిఫ్ తో వాగ్వివాదం జరగడంతో చేర్యాల సీఐ రమేష్ నాయక్, జోక్యం చేసుకొని కో-ఆపరేటివ్ అధికారులతో మాట్లాడి బాధితునికి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ,మండల కమిటీ సభ్యులు అల్ల రమేష్, కొండూరు ఎల్ల స్వామి, బేజాడి మల్లారెడ్డి, నారదాసు కనకయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ పిట్టల నరేష్,హమాలి నాయకులు కొమ్మ భాస్కర్,కాసర్ల రవి,ఆలేటి రాజయ్య,బిక్షపతి,భూపాల్ రెడ్డి, గూడ రాజిరెడ్డి,విష్ణు, సాయిలు,యాదగిరి,నారదాసు బుచ్చయ్య,మహేష్,బత్తిని అంజయ్య,సుమన్,మల్లయ్య,శ్రీను,మురళి లతోపాటు రెండు వందల యాభై మంది హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 22:ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.శుక్రవారం చేగుంట మండలం రెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జనగణన సర్వే ను,చందాయిపేట్ లోని శివ కేశవ ఇండస్ట్రీ ను పరిశీలించారు.ప్రభుత్వం రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని, రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారి పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సకాలంలో జరుగుతుందని తెలిపారు.ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలన్నారు.ట్రక్ తో... కేంద్రానికి సంబందించిన ఎవరో ఒకరు తప్పకుండ వెళ్లి ఆన్ లోడింగ్ త్వరగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు చేస్తే....రైతుల ఖాతా లో నగదు జమ ఆలస్యం కాదన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నదని ఆమె వివరించారు.రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు.పకడ్బందీగా జనగణన చేపట్టాలని, ఇండ్ల గణనలో సరిఅయిన సంఖ్యలను నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు ఏదైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,అధికారులు,స్థానిక తహసిల్దార్, రైస్ మిల్ యజమాని పబ్బ శ్రీనివాస్ గుప్తా, నగేష్ గుప్తా, పాల్గొన్నారు.

# వేతన పెంపు హర్షణీయం మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 22:రాష్ట్రంలోని 1.11 కోట్ల మందికి పైగా కార్మికులకు మేలు జరిగేలా వేతనాల పెంపు నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చేగుంట మండల కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, దుబ్బాక ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు కార్మికులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలాధ్యక్షుడు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, పబ్బ నగేష్ గుప్తా, బొల్ల ప్రశాంత్,, చౌదరి శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బల్ రెడ్డి,కుర్మ లక్ష్మి , మండల నాయకులు పూర్ర ఆగమయ్యా,మహేష్, జగన్ గౌడ్,రాకేష్,రాజు, నాగరాజు గుప్తా,సాయిబాబా,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డాగ్స్‌తో తాడూరు గ్రామంలో ముమ్మర తనిఖీలు









మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. గౌరవ పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్.ఆదేశాల మేరకు శుక్రవారం చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడురు గ్రామంలో నార్కోటిక్ డాగ్స్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు.గ్రామంలోని కిరాణా షాపులు, టీ కొట్టులు,పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో ఈ సోదాలు జరిగాయి.ఈ సందర్భంగా చేర్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) అపూర్వరెడ్డి మాట్లాడుతూ... యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల సరఫరా,విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గంజాయి,డ్రగ్స్,లేదా మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లను ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసినా,లేదా షాపుల్లో విక్రయించినా చట్టప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలనీ కోరారు.మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలను విక్రయించినా,కలిగి ఉన్నా వెంటనే డయల్ 100 లేదా 1908 నంబర్లకు సమాచారం అందించగలరు.సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ. అపూర్వారెడ్డి,తెలియజేశారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చి మానవత్వం చాటిన మైనార్టీ కాంగ్రెస్ యూత్ నాయకుడు



మనప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండల కేంద్రంలోని మద్దూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తూన్న కులీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మజ్జిగ ప్యాకెట్లను అందించి మానవత్వం చాటిన కాంగ్రెస్ మైనార్టీ యూత్ నాయకుడు యం.డి.మౌలానా.ఈ సందర్భంగా వారు ఉపాధి కూలీలను ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పని సమయంలో తాగునీరు,తల కప్పుకునే వస్త్రాలు వినియోగిస్తూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోసేటి డైరెక్టర్ కాటం బాలయ్య,రాచకొండ సాయన్న,యూత్ నాయకుడు కిషోర్, గ్యాస్ కనకయ్య కరీం సంజు,కిరణ్,హరీష్ చింటు,అరుణ్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి సంపత్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కుకునుర్ పల్లి మండలంలోని ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ తీవ్ర జాప్యంగా సాగుతోందని మండిపడ్డారు. దీనిని ఆసరాగా చేసుకుని తరుగు పేరుతో క్వింటాలుకు ఇష్టానుసారంగా కిలోలు కట్ చేస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని, ఈ కటింగ్ వ్యవస్థను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. రానున్న రుతుపవనాలు, అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని అన్ని కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలన్నారు. కేంద్రాల్లో గన్ని బ్యాగుల (గోనె సంచుల) కొరత లేకుండా చూడాలని, కనీస సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే, ధాన్యం విక్రయించిన రైతులకు వెనువెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోనాల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ మండల కోశాధికారి మల్లిపెద్ది రమేష్ , బూతు అధ్యక్షులు రమేష్ యాదవ్, గాండ్ల భాను, కార్యకర్తలు లాస్కరి శ్రవణ్, అఖిల్, బోనగిరి చందు, రొయ్యల స్వామి కుక్కల మధు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు




నేరేడుచర్ల( మనప్రజా ప్రతినిధి దినపత్రిక ) జైవాసవినేరేడుచర్ల వాసవి క్లబ్ వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈరోజు మూడు కార్యక్రమంలో ఘనంగా నిర్వహించనైనది.టెన్త్ క్లాస్ ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు .540 పైన మార్కులు వచ్చిన వారిని గొప్పగా సన్మానించడం జరిగినది .మరియు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మన నేరేడుచర్ల ఎస్సై.ూా.స్రెయిదిరెడ్డి గారునీ సన్మానించడం జరిగినది. మరియు ఈ ఎండాకాలం సందర్భంగా సెంటర్లో బాటసారులకు చలివేంద్రం ప్రారంభించటం జరిగినది. మజ్జిగ మరియు పెరుగన్నం కూల్ వాటర్ ఇవ్వటం జరిగినది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి గారు మరియు మన ఎస్సై ఏ సైదిరెడ్డి గార్ల వారి ద్వారా ప్రారంభించడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో పాల్గొన్న వారు వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి మరియు వాసవిజిల్లా మాజీ ఆఫీసర్స్ రాచకొండ శ్రీనివాసరావు .కొత్త లక్ష్మణ్. కందిబండశ్రీనివాసరావు. మరియు వీరవెల్లి శ్రీలత. వాసవి క్లబ్ సెక్రటరీ చెరుకు రాము .ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు . వనితక్లబ్ సెక్రటరిరేపాల ఉర్మిలా. ట్రెజరర్ జగిని శివాని .వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు బోనగిరి అంజయ్య. ఊటుకూరి నటరాజు .మరియు పోలిశెట్టి వెంకటేశ్వర్లు. ఉప్పల పుల్లయ్య. పారే పల్లి శేఖర్రావు .యామిని వీరయ్య.తడకమళ్ళ పరమేశం .పాల్వాయి గోపాలకృష్ణ.సుగ్రీవ వెంకటగురునాథం .గజ్జల కోటేశ్వరరావు.నీల శ్రీనివాసు.గుంటూరు శ్రీనివాసు .కట్టమూరి మధు .అనంతల సత్యనారాయణ. చందా కిషన్ .ఆర్యవైశ్య పదవ తరగతి విద్యార్థినీలు పోలిశెట్టి వాసవి. అనంతుల లిఖిత సాయి .కట్టమూరి అక్షిత. సుగ్రీవ హాసిని .గజ్జల నాగ హర్షిత. వీరిని సన్మానించడం జరిగినది.

## కుల గణన సమంజసమేనన్న సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నాం



హైదరాబాద్ (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )జనాభా లెక్కలలో కుల గణనను తొలగించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యశీ ను సుప్రీంకోర్టు తిరస్కరించడం బీసీల విజయమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు శుక్రవారం నాడు ఆయన హైదరాబాదు హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు లు బొడ్డుపల్లి కృష్ణ చింతకింది కుమార స్వామిలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ... జాతీయ జనాభా గణనలో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం కులగణ ను చేపట్టడంలో నిర్ధారించడంలో ఎలాంటి తప్పు లేదని సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడం ఎంతో సంతోషకరమని, జరగనున్న జన గణన లో కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తుందని ఆ పోరాట ఫలితంగానే నేడు సుప్రీంకోర్టు కూడా అనుకూలంగా స్పందించడం హర్షనీయమని కుల గణన వల్ల ఏ ఏ కులాలు సంఖ్య ఎంత ఉందో కచ్చితంగా తెలుస్తుందని ఎంతమంది అత్యంత వెనుకబడిన వారు ఉన్నారో తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, స్వాతంత్ర ఫలాలు అన్ని కులాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం అందించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైనే ఉన్నదని స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ ఈ దేశంలోని 3500 కులాల వారు ఇంతవరకు పార్లమెంటు గడప తొక్క లేదనే విషయం అత్యంత బాధాకరమని, కుల గణనలో వచ్చిన ఆధారాలను పట్టి ఆయా కులాల వారికి విద్య ఉద్యోగం ఉపాధి మరియు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి చేస్తున్న పోరాటానికి అన్ని బీసీ సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్య ఉద్యమాలు నిర్వహించడం ద్వారా బీసీలకు న్యాయం చేయవచ్చని ఆయన అన్నారు అయితే జనాభా దామాషా ప్రకారం అన్ని కూడా వారికి న్యాయం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి అభిమతమని ఇది ఏ కులం వారికి వ్యతిరేకి కాదని ఆయన స్పష్టం చేశారు

## ఎత్తైన ప్రాంతాలకు శాశ్వత సాగునీరు అందించడమే లక్ష్యం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,తరిగొప్పుల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలం గండీరామారం పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్-1 పనులను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు,ఇంజినీర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి,పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతాంగ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తైన ప్రాంతాలకు శాశ్వత సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందన్నారు. జనగామ,హన్మకొండ జిల్లా ల్లోని తరిగొప్పుల, చిలుపూర్,ధర్మసాగర్, వేలేరు,మండలాలకు సాగునీటి పరిష్కారం కల్పించేందుకు నూట పది కోట్లతో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేయించామని తెలిపారు.తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే అప్పటి సీఎం కేసీఆర్ తో కలిసి తరిగొప్పుల లిఫ్ట్ ఇరిగేషన్‌కు నూట పది కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు.దేవాదుల పైపులైన్ ఆధారంగా మూడు మినీ ఎత్తిపోతల పథకాలను రూపకల్పన చేసి వేలాది ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక సిద్ధం చేశామని,ఈ పను లకు 2023 ఫిబ్రవరి 27న అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.తరిగొప్పుల మండలాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో గండీరామారం రిజర్వాయర్ ఆధారంగా రూ.63.80 కోట్లతో లిఫ్ట్-1 ఇరిగేషన్ పథకాన్ని చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. ఈ లిఫ్ట్ ద్వారా తరిగొ ప్పుల,అబ్దుల్ నాగారం, నర్సాపూర్,అంకుషాపూర్,సోలిపురం,పోతా రం,బొత్తగట్టు నాగారం, భోజ్య తండా,జల్వాయి తండా,మానిసింగ్ తండా తదితర గ్రామాలు,తండాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు.తొలి దశలో నాలుగు వేల ఎకరాలకు నీరు అందుతుందని, భవి ష్యత్తులో మరో పది వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.పంపు హౌస్ వరకు అప్రోచ్ కాలువ పనులు కొనసా గుతున్నాయని,మరో రెండు నెలల్లో మొత్తం పనులు పూర్తి అవుతాయని ఇంజినీర్లు చెబుతున్నారని పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూన్ ముప్పైలోపు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.తాను కూడా ఇంజినీర్లు,కాంట్రాక్టర్లను జూలై పదిహేను లోపు తరిగొప్పులలో ఇప్పటివరకు సాగునీరు అందని ఎత్తైన ప్రాంతా లకు కూడా నీళ్లు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.తరిగొప్పుల మండలానికి నీళ్లు తీసుకురావడం తన అదృష్టంగా భావి స్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.ఈ పనుల కోసం నిరంతరం అధికా రులతో,ఏజెన్సీలతో సమావేశాలు



నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి నెల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఈ అంశంపై చర్చిస్తున్నా మని,అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించి రిప్రజెంటేషన్ ఇచ్చామని వెల్లడించారు.గండి రామారం పంపు హౌస్ కు పోయే క్రమంలో గ్రామాల్లో వేసిన పైప్ లైన్ ను పరిశీలించడం, ఈ స్కీమ్ లో నీళ్లు చేరని కుంటలకు కూడ పరి శీలించాలని అధికారులకు తెలియచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తరిగొప్పుల బిఆర్ఎస్ మండల నాయకులు పింగిలి జగన్మో హన్ రెడ్డి,మాజీ జడ్పి చైర్మన్ పద్మ నర్సింగ రావు, బిఆర్ఎస్ నాయకులు పెద్ది రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ పద్మజ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జూంలాల్, మాజీ అధికార ప్రతినిధి లింగం,తరిగొప్పుల మాజీ సర్పంచ్ ప్రభుదాస్,అబ్దుల్ నాగారం మాజీ సర్పంచ్ రమ సంపత్ రెడ్డి,సోలిపు రం సర్పంచ్ శ్రీను,నర్మెట సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కంతి ఆంజనే యులు,బొత్తల పర్రె సర్పంచ్ రవి నాయక్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ టౌన్ కాంగ్రెస్ పట్టణ నాయకుడు చెంచరపు బుచ్చిరెడ్డి మాతృమూర్తి ప్రమీల శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి చేరుకున్నారు. ప్రమీల భౌతికకాయానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కోళ్ల ఫారమ్ దగ్ధం

## సుమారు రూ. 8 లక్షల ఆస్తి నష్టం



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల మే ,22:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక కోళ్ల ఫారమ్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఫారమ్‌లోని సామగ్రితో పాటు వందలాది కోళ్లు సజీవ దహనమయ్యాయి.అగ్రహారం గ్రామానికి చెందిన ఆంజనేయులు తండ్రి రఘురాములు, ఈ కోళ్ల ఫారమ్‌ను నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా విస్తరించాయి. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, అప్పటికే ఫారమ్ పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ. 8 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆంజనేయులు కన్నీటి పర్యంతమయ్యారు.

# కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ డంపింగ్ యార్డ్ పై అనుసరిస్తున్న ద్వంద విధానాలు విడనాడాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్, దమ్మాయిగూడ, కీసర తదితర ప్రాంతాల ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్న రాంకీ డంపింగ్ యార్డు ఎత్తివేత పేరిట అధికార కాంగ్రెస్, కేంద్రంలో బీజేపి, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ చేపట్టిన అఖిలపక్ష సమావేశం తమతమ రాజకీయ స్వలాభంలో బాగంగా జరుగుతున్నదని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి నేడొక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 2026, మే-22, శుక్రవారం రోజు డంపింగ్ యార్డు బాదిత ప్రజల పక్షాన పోరాడిన స్థానిక వివిధ రాజకీయ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతల పట్ల అనుసరించిన నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా సూచనమేరకే అదికారుల సమక్షంలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనేది వట్టి భూటకమని ఎండగట్టారు. జవహర్ నగర్, దమ్మాయిగూడ, కీసర బాదిత ప్రజలను మోసగించే అనధికార కుట్రలో బాగమే జరిపిన అఖిలపక్ష సమావేశం అని స్పష్టం చేశారు. నిజంగా స్థానిక ప్రజాప్రతినిధులైన ఎం.పి., ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న, డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి అధికార పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేసేవారన్నారు. అలాకాక ఎక్కడో హైదరాబాద్ లోని నాగోల్ ప్రాంతంలో ఎమ్మెల్యే, ఎం.పి., బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, గుట్టుచప్పుడుకాకుండాఅఖిలపక్షం పేరిట హడావుడిగా సమావేశం జరపడం వెనుక వారివారి, వ్యక్తిగత రాజకీయ, ఆర్థికప్రయోజనాలుదాగున్నాయనేది స్థానిక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలతో పాటుప్రజలకుఅనేకఅనుమానాలు ఉన్నాయనిఅన్నారు.ప్రమాదకరమైన వాయు, జల, భూమి కాలుష్యంలో ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉన్న జవహర్ నగర్ డప్పింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కొరకు శాస్త్రీయ పని పద్దతులు అనుసరించాలని సూచించారు. దీనికి విరుద్దంగా పాలకులు, ప్రభుత్వ అధికారులు వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, వారి అభివృద్ధికి రాజ్యాంగబద్ద హక్కులను, పర్యావరణాన్ని సంరక్షించేలా యుద్ద ప్రాతిపదికన తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రజాసంఘాల నాయకులపై పెట్టిన అనేక తప్పుడు కేసులను ఎత్తివేయాలని కోరారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపి ఎం.పి. చేపడుతున్న ఆశాస్త్రీయ పని పద్దతులను, ద్వంద విదానాలను విడనాడాలని ఈ సందర్భంగా షేక్ షావలి సూచించారు. ఇప్పటికైన మించిపోయింది ఏమిలేదని, రాష్ట్ర ప్రభుత్వమే అధికార పూర్వకంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, జవహర్ నగర్ ప్రజలకు డంపింగ్ యార్డుపై ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలపక్షం పేరుతో జరుగుతున్న కుట్రపూరితమైన రాజకీయ తంతును స్థానిక పార్టీలు, ప్రజాసంఘాలు, కలిసి వచ్చే శక్తులతో కలిసి ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమే నైతిక బాద్యత వహించాల్సి ఉంటుందని గుర్తుచేశారు.

# సిద్ధిపేటలో...చిత్రపటాలకు పాలాభిషేకం



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట:రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు కనీస వేతనం 20 వేలు గా తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా శుక్రవారం సిద్దిపేట జిల్లా ముస్తాబాద్ చౌరస్తా లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యం లో ,కాంగ్రెస్ నాయకులు సీఎం, కార్మిక శాఖ మంత్రి, ఇంచార్జ్ పూజల హరికృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపిక్రిష్ణ ముఖ్య అతిథి పాల్గొని వారు విలేఖరులతో మాట్లాడుతూ కార్మికులకు ఈ నిర్ణయం వల్ల మేలు చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ నిర్ణయం ద్వారా మరోసారి నిరూపించడం జరిగిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 20 వేలు నిర్ణయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించినందుకు కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దశీ లక్ష్మి, మహిళా టౌన్ అధ్యక్షులు మార్క పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎర్ర మహేందర్,అర్షద్,వాహబ్,గాయశుద్దీన్,రషద్,ఆతిక్ టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్,ఆత్మ డైరెక్టర్లు అజమాత్,అశోక్,జనార్దన్ రెడ్డి,బూర్గుపల్లి సర్పంచ్ బాలయ్య,ప్రవీణ్,మల్లేశం,స్రవంతి,రజని,సన తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కార్యకర్త ముగ్దమ్ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా

మన ప్రజాప్రతిని దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామనియోజకవర్గం .జనగామ మండలం శామీర్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహ్మద్ ముగ్ధమ్ మృతి చెందారు.ఈ విషయం తెలుసు కున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,శుక్రవారం వారి స్వగ్రామానికి చేరుకున్నారు. మృతి చెందిన ముగ్ధమ్ భౌతికకా యానికి పూలమాల వేసి ఆయన నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






# ఆర్‌టీఐ చట్టాన్ని.. అపహాస్యం చేసిన అధికారులు

**-ప్రజల డబ్బు ఖర్చులపై ప్రశ్నిస్తే "ఆడిట్‌లో ఇచ్చాము" అంటూ తప్పించుకునే యత్నం**

**-పూర్తి వివరాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం**

**-రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన ఆర్‌టీఐ కార్యకర్త నిరంజన్**


బి. నిరంజన్

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట జిల్లా,మే22 : సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని టీజీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలో జరిగిన ఆదాయం, ఖర్చుల వివరాలపై ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరగా సంబంధిత అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అసంపూర్ణ సమాధానాలు ఇచ్చిన ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రజల పన్నుల డబ్బుతో నిర్వహిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరిగిన ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలు, బిల్లులు, వౌచర్లు, లెడ్జర్లు, రికార్డులు ఇవ్వాలని ఆర్‌టీఐ కార్యకర్త బి.నిరంజన్ దరఖాస్తు చేశారు. అయితే సంబంధిత ప్రజా సమాచార అధికారి ( బెజ్జంకి టీజీ మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ) మాత్రం పూర్తి పత్రాలు ఇవ్వకుండా కేవలం కొన్ని సంఖ్యలు, లెక్కలు మాత్రమే తెలుపుతూ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.దీనిపై ఫస్ట్ అప్పీల్ దాఖలు చేయగా కూడా అధికారులు అసలు రికార్డులు అందించకుండా "రికార్డులు ఆడిట్‌లో ఇచ్చాము", "ఆఫీసులో ఉన్నాయి" అంటూ నిర్లక్ష్యంగా తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్ టి ఐ చట్టం ప్రకారం సమాచారం ఆడిట్‌లో ఉన్నా సంబంధిత శాఖ దాని ధృవీకృత కాపీలు ఇవ్వాల్సిన బాధ్యత ఉండగా,అధికారులు మాత్రం చట్టాన్ని నిర్లక్ష్యం చేసినట్లు ఆర్‌టీఐ నిపుణులు పేర్కొంటున్నారు.ఆర్‌టీఐ కార్యకర్త బి.నిరంజన్ మాట్లాడుతూ... "ప్రజల డబ్బుతో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ సమాచారం అడిగితే అధికారులు తప్పించుకునే ధోరణి అవలంబిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదుడ ఆర్‌టీఐ చట్టాన్ని బహిరంగంగా అపహాస్యం చేయడమే" అని తీవ్రంగా మండిపడ్డారు. "ఖర్చుల వివరాలు నిజాయితీగా ఉంటే బిల్లులు, వౌచర్లు ఇవ్వడానికి ఎందుకు భయపడుతున్నారు? ఆడిట్‌లో ఉందని చెప్పడం చట్టబద్ధమైన కారణం కాదు" అని ప్రశ్నించారు.ఈ వ్యవహారంపై పూర్తి సమాచారం అందించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులపై ¬× చట్టం సెక్షన్ 20 కింద చర్యలు తీసుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజాసంఘాల నాయకులు స్పందిస్తూ..."ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఆర్‌టీఐ చట్టాన్నే అధికారులు బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. సమాచారం ఇవ్వకుండా ప్రజలను తిప్పడం దారుణం. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ఆర్‌టీఐపై నమ్మకం తగ్గిపోతుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీ యాంశంగా మారగా, జవాబు దారితనంగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులే ఇలా ఆర్టిఐ ని అపహస్యం పాలు చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

